# బలగం BALAGAM TV

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ ఆదివారం 16 మార్చి 2025 | www.balagamtv.com | పేజీలు 5





## డబ్ల్యూపీఎల్ విజేత ముంబయి


- 8 పరుగుల తేడాతో ఢిల్లీపై విజయం
- రెండో సారి టైటిల్ కైవసం చేసుకున్న ముంబై ఇండియన్స్
- మూడో సారి ఫైనల్‌లో ఓడిన ఢిల్లీ

వివరాలు 4వ పేజీలో

## అప్పులు తప్పులు సరిచేయడానికే

# 15 నెలలు సరిపోయింది

- రూ. 8 లక్షల కోట్ల అప్పులు మాపై వేసి వెళ్లిపోయారు
- ప్రస్తుతం తెలంగాణ అప్పు రూ.7,38,707 కోట్లు.
- గవర్నర్ ప్రసంగంలో ఉండేది మా పార్టీ మ్యానిఫెస్టో అంశాలే...తప్పేంటి?
- ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాలకు పెద్దన్నే
- 32 సార్లు కాదు..ఇంకో 300 సార్లు ఢిల్లీ వెళ్తా
- కేసీఆర్ దమ్ముంటే అసెంబ్లీకి రావాలి
- మీడియా పేరుతో నోటికొచ్చినట్టు మాట్లాడితే బట్టలూడదీసి కొడతాం
- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

"కేసీఆర్ పాలనలో తప్పులు.. అప్పులే చేశారు. ఈ 15 నెలల కాలమంతా కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులు సరిచేయడానికే సరిపోయింది. వాళ్ల పెట్టిన అప్పులకు వడ్డీలు కట్టడమే భారంగా ఉంది. అప్పులు పెట్టింది కాకుండా తిరిగి మాపైనే విమర్శలు చేస్తున్నారు. రూ.8 లక్షల కోట్ల అప్పులు మాపై వేశారు. రూ.1.52 లక్షల కోట్లు అప్పు చేశామని మాపై బురద జల్లుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ అప్పు రూ.7,38,707 కోట్లు" అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రతినిధుల సూచనలు, సలహాలు తీసుకుంటూ ప్రజల మన్ననలు పొందే విధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని వస్పష్టం చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ప్రయోజనాలను వారి సీనియారిటీ ప్రకారం ఏడాదిలోగా వంద శాతం చెల్లిస్తామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలన అంశాల ప్రాధాన్యతతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని, అందుకు ప్రజా ప్రతినిధులతో పాటు ఉద్యోగులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ చేసిన ప్రసంగంపై రెండు రోజులుగా సాగిన చర్చకు శాసనమండలి, శాసనసభల్లో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమాధానం ఇచ్చారు. ప్రభుత్వానికి వచ్చే సహేతుకమైన సలహాలను తప్పకుండా స్వీకరిస్తామని చెప్పారు. వాస్తవాలను వివరిస్తూ పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వం జవాబుదారిగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.

"గడిచిన 15 నెలలుగా ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాల ప్రాతిపదికగానే ఆయా అంశాలను గవర్నర్ ప్రసంగంలో చేర్చాం. గవర్నర్ ప్రసంగంపై సభలో వచ్చే సూచనలు, సలహాలను బడ్జెట్‌లో ప్రతిబింబించే ప్రయత్నం చేస్తాం. అబద్ధాల ప్రాతిపదికన ప్రభుత్వాన్ని నడుపదలుచుకోలేదు. ప్రజలకు మేలు జరగాలన్నదే ప్రభుత్వ ఆలోచన" అని ఉద్ఘాటించారు.

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా, పెట్టుబడులను తెచ్చి, వీలైనంత మేరకు సంక్షేమం, అభివృద్ధి చేస్తూ, పారదర్శక పరిపాలనను తీసుకురావాలన్న తాపత్రయంతో ఆలోచనలు చేస్తున్నాం. రాష్ట్రానికి ఉన్న అప్పులు, ఆదాయ వివరాలను తెలియజేస్తూ, ఆదాయ వనరులను పెంచుకోవడానికి ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తూ పనిచేస్తున్నామని చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఎంత చిత్తశుద్ధితో చేశామన్నది చెప్పారు. బీసీ కులగణన అవసరం, ఆవశ్యకత, జరిగిన తీరును సమగ్రంగా వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఒక ప్రాతిపదిక కావాలని, అందుకోసం చిత్తశుద్ధితో కులగణన చేశామని వివరించారు. బీసీ సబ్ ప్లాన్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తాం.

తెలంగాణలో వ్యవసాయ కుటుంబాలను ఆదుకోవాలన్న లక్ష్యంతోనే రైతులను రుణ విముక్తులను చేయాలని రెండు లక్షల రుణ మాఫీ చేశాం. అలాగే, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పంట కొనుగోలు, సన్నవడ్లకు బోనస్, రైతాంగ సమస్యల పరిష్కారానికి రైతు కమిషన్ ఏర్పాటు వంటి మిగితా 2వ పేజీలో

## పాఠశాలల పని వేళలు మార్పు

**బలగం టీవి, హైదరాబాద్**

రాష్ట్రంలో ఒంటి పూట బడుల పని వేళలను ప్రభుత్వం మార్చింది. ఈ మేరకు శనివారం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ.నర్సింహారెడ్డి సర్క్యులర్ జారీ చేశారు. మొదటి బెల్ ఉదయం7.45కు, స్కూల్ అసెంబ్లీ 7.50 ఉంటుందని తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న పాఠశాలల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు.

## ట్రంప్ సంచలన నిర్ణయం..!

### పాకిస్థాన్ సహా 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్..!



**బలగం టీవి, హైదరాబాద్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. పలు దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే అంశాన్ని ట్రంప్‌సర్కారు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. 41 దేశాల పౌరులు అగ్రరాజ్యంలోకి రాకుండా త్వరలో ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నట్టు సమాచారం. ఈ 41 దేశాలను మూడు గ్రూపులుగా విభజించి.. ఆయా దేశాలపై ప్రయాణ పరిమితులను విధించనునట్టు తెలిసింది. మొదటి గ్రూప్‌లో అఫ్గానిస్థాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తరకొరియా వంటి పది దేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాల పౌరులకు వీసాల జారీ పూర్తిగా నిలిపివేయనున్నారు. ఇక, రెండో గ్రూప్‌లో ఇరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ దేశాలున్నాయి. ఈ దేశాలపై పాక్షిక ఆంక్షలు అమలు చేయనున్నారు. ఈ దేశాలకు చెందిన పౌరులకు పర్యాటక, విద్యార్థి వీసాల వంటివి జారీ చేయకూడదని భావిస్తున్నారు. అయితే వీటికి కొన్ని మినహాయింపులు కల్పించే అవకాశాలున్నాయి. మూడో గ్రూప్‌లో పాకిస్థాన్, భూటాన్ సహా మొత్తం 26 దేశాలు ఉన్నట్లు తెలిసింది. ఈ దేశాలు తమ భద్రతా తనిఖీలను మెరుగుపరుచుకునేందుకు 60 రోజుల గడువు ఇస్తారు. ఆ సమయంలో లోపాలన పరిష్కరించుకోవచ్చు. ఒక వేళ ఇచ్చిన గడువులోపు ఆ దేశాలు ఆ ప్రయత్నాలు చేయడంలో విఫలం అయితే.. అక్కడి పౌరులకు వీసా జారీని పాక్షికంగా నిలిపివేసే అవకాశం ఉంటుంది. ఈ మేరకు అమెరికా మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. అయితే, ట్రావెల్ బ్యాన్‌పై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## 100 శాతం రుణమాఫీ నిరూపిస్తే రాజీనామా చేస్తా





- డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి సవాల్
- సభలో అబద్ధాలు మాట్లాడటం తగదు
- డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం శాసనసభలో మాట్లాడే సమయంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వర్సెస్ బీఆర్ఎస్ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డిగా కొనసాగింది. తాను అబద్ధాలు మాట్లాడటం లేదనీ, తన నియోజకవర్గంలోనే 127 గ్రామాల్లో ఏదైనా ఒక గ్రామాన్ని మీరే ఎంచుకుని వంద శాతం రుణమాఫీ అయినట్టు చూపాలని భట్టికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. ఒకవేళ వంద శాతం రుణమాఫీ చేసినట్టు నిరూపిస్తే రాజీనామా ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తానని సభావేదికగా ప్రకటించారు. రుణమాఫీ, గృహలక్ష్మి పథకాల వల్ల బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నియోజకవర్గంలో ఎంత మంది లబ్దిపొందారనే విషయాన్ని డిప్యూటీ సీఎం అంకెలతో వివరంగా చదివి వినిపించారు.

తన నియోజకవర్గంలో ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని బీఆర్ఎస్ సభ్యులు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నొక్కిచెప్పారు. తన నియోజకవర్గంలోని 127 గ్రామాల్లో ఏ ఒక్క గ్రామంలోనైనా వంద శాతం రుణమాఫీ పూర్తయినట్టు చూపెడితే తాను ముక్కు నేలకు రాస్తాననీ, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు సవాల్ విసిరారు. మాట మాట్లాడితే వంద శాతం రుణమాఫీ చేశామని కాంగ్రెస్ సర్కారు పచ్చి అబద్ధాలు చెబుతున్నదని విమర్శించారు. ఇంత అప్రజాస్వామ్య, అహంకారపూరిత ప్రభుత్వాన్ని ఉమ్మడి రాష్ట్ర, తెలంగాణ చరిత్రలో పరిపాలించిన 19 ప్రభుత్వాల్లో తానెప్పుడూ చూడలేదంటూ చురకలు అంటించారు. మహిళా జర్నలిస్టులపై కేసులు పెట్టడాన్ని తప్పుబట్టారు. రుణమాఫీ కాని రైతులకు కూడా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగా విద్యాశాఖలో 2 లక్షల డ్రాపౌట్స్ పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాసంస్థలకు నిధుల కేటాయింపులో కూడా ప్రభుత్వం మిగితా 2వ పేజీలో

## రాయలసీమ ఎత్తిపోతల పథకానికి కేంద్రం నిరాకరణ

- ఇది కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ నిర్మించ తలపెట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకానికి కేంద్ర ప్రభుత్వం పర్యావరణ అనుమతులను నిరాకరించిందని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాలతో ఆంధ్రప్రదేశ్ రాయలసీమ ఎత్తిపోతలను నిర్మించాలని భావించిందని ఆయన అన్నారు. అయితే, అంతర్ రాష్ట్ర నిబంధనలను ఉల్లంఘించి ఏపీ ప్రభుత్వం నిర్మాణం చేపట్టిందంటూ పలుమార్లు కేంద్రానికి ఫిర్యాదులు చేశామని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా కేంద్రానికి లేఖ రాశారని గుర్తు చేశారు. కేఆర్ఎంబీ, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఈ ప్రాజెక్టు నిర్మించాలన్నది ఆంధ్రప్రదేశ్ లక్ష్యమని అన్నారు. పర్యావరణ చట్టాలకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టును ప్రారంభించారని పేర్కొన్నారు.

తెలంగాణలో కీలక సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు. కృష్ణా జలాల్లో వాటాను కాపాడుకోవడానికి చర్యలు తీసుకుందని చెప్పారు. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రితో వ్యక్తిగతంగా మాట్లాడి సమగ్రంగా వివరించినట్లు చెప్పారు. ఫిబ్రవరి 27న జరిగిన 25వ సమావేశంలో ఎన్జీటీ ఉత్తర్వులను సమీక్షించి నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారించిందని తెలిపారు. కృష్ణా జలాశయాల్లో తెలంగాణ హక్కు కోల్పోకుండా చూడటంతో పాటు విధానపరమైన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.



## కృష్ణా జలాల కోసం పోరాడింది మేము

- మాజీ మంత్రి హరీశ్‌రావు

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సమాధానం ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రసంగంపై మాజీ మంత్రి హరీశ్ విమర్శలు గుప్పించారు. అటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై విమర్శలు చేశారు. అసెంబ్లీ లాబీలో మాట్లాడిన ఆయన.. పోతిరెడ్డిపాడుపై తాము 40 రోజులు కొట్లాడామని చెప్పారు. కిరణ్ కుమార్‌రెడ్డి తనకు మంత్రి పదవి ఇస్తాడనే ఆశతో ఉత్తమ్ కుమార్‌రెడ్డి నోరు మూసుకున్నాడని అన్నారు. తెలంగాణ హక్కుల కోసం పదవులు వదులుకున్న చరిత్ర తమదని, ద్రోహం చరిత్ర ఉత్తమ్‌దని చెప్పారు.కృష్ణా జలాలకు సంబంధించి సెక్షన్ 3 తీసుకొచ్చింది కేసీఆర్ అని హరీశ్‌రావు అన్నారు. కృష్ణా జలాల కోసం పోరాడింది తామని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను వ్యతిరేకించింది తామేనని చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో పంటలు ఎండడానికి కారణం కాంగ్రెస్ పార్టేనని ఆరోపించారు. వారి చేతగాని తనంవల్ల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఉత్తమ్ తప్పులు మాట్లాడి సభను తప్పు దోవ పట్టించారని ఆరోపించారు.

ఎస్ఎల్‌బీసీ గురించి నాడు కాంగ్రెస్ నేతలు మాట్లాడలేదని, పులిచింతల నిర్వాసితులకు తాము సహాయం చేశామని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలను ఖండిస్తూ తాము ఆయన ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేశామని తెలిపారు. కేసీఆర్ సభలో ప్రతిపక్ష నాయకుడని, ఆయనను అగౌరవపర్చడం సబబు కాదని సూచించారు. తమకు స్పీకర్ మైక్ ఇవ్వలేదని, సభలో ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని కోరామని అన్నారు. కానీ రేవంత్‌రెడ్డి విజ్ఞత, సంస్కారం లేకుండా మాట్లాడారని హరీశ్‌రావు అన్నారు. ఇంత నీచపు మాటలు మాట్లాడే సీఎంను తానెప్పుడూ చూడలేదని చెప్పారు. ఉత్తమ్ కుమార్ పచ్చి అబద్దాలు మాట్లాడారని, కృష్ణా జలాలలో అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టేనని ఆరోపించారు. విద్యాసాగర్ వెళ్లి తాత్కాలికంగా ఒప్పందం చేసుకున్నారని, అప్పుడు ప్రాజెక్టులు లేక 299 టీఎంసీలకు ఒక్క సంవత్సరానికి ఒప్పందం చేసుకున్నారని చెప్పారు.

తెలంగాణ అధికారులు ఈ సంవత్సరం ఎందుకు ఒప్పుకున్నారని ప్రశ్నించారు. అప్పుడు పోతిరెడ్డిపాడు కోసం 40 రోజులు అసెంబ్లీని స్తంభింపజేసింది తామేనని మాజీ మంత్రి చెప్పారు. నాడు పదవుల కోసం ఉత్తమ్ పెదవులు మూసుకున్నారని, తెలంగాణకు ద్రోహం చేసి ఉత్తమ్ మంత్రి అయ్యారని విమర్శించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి చంద్రబాబు వద్ద భోజనం చేసి కృష్ణ నీటిని అప్పగించారని ఆరోపించారు.

## మహిళా లోకానికి బేగంపేట్ స్టేషన్ అంకితం



- రూ.38కోట్లతో బేగంపేట్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- బేగంపేట అమృత్ స్టేషన్ మొదటి దశ పునరాభివద్ధి పనులను పరిశీలన

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ రైల్వేల సమగ్రాభివద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఇందుకోసం ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బేగంపేట రైల్వే స్టేషన్ పూర్తిగా మహిళా లోకానికి అంకితం చేయనున్నామని మంత్రి వెల్లడించారు. బేగంపేట అమత్ స్టేషన్ పునరాభివద్ధి మొదటి దశ పనులను శనివారం కేంద్ర మంత్రి పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణంలో పర్యటించి, పలు రకాల పనుల తీరును పర్యవేక్షిస్తూ అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ అమత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రూ.38కోట్లతో స్టేషన్ పునరాభివృద్ధి పనులు చేపట్టామని, అందులో తొలివిడత రూ.26 కోట్లతో చేపట్టిన పనులు 90శాతం పూర్తయ్యాయని, మరో 5 నుంచి 10 శాతం సుందరీకరణ పనులు మాత్రమే జరగాల్సి ఉందన్నారు. ఆ వెంటనే రూ. 12 కోట్లతో రెండో విడత పనులను కూడా చేపడతామని వివరించారు. పనులు నిర్వహించే సమయంలో ఇక్కడి నుంచి రాకపోకలు సాగించే రైళ్లు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మిగితా 2వ పేజీలో

## రెండోసారి నేనే ముఖ్యమంత్రి

- మొదటిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ఓట్లు వేశారు
- రెండోసారి నా మీద నమ్మకంతో ఓట్లు వేస్తారు
- శాసనమండలి ప్రాంగణంలో సీఎం రేవంత్‌రెడ్డి

మిగితా 2వ పేజీలో

## నాపై పెట్టిన పోస్టులకు మానసికంగా ధైర్యం కోల్పోయా



- బాడీ షేమింగ్ చేయకూడదు
- సోషల్ మీడియాకి హద్దు ఉండాలి
- మంత్రి సీతక్క

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన బాషతో తప్పుడు పోస్టులు పెడుతున్న వారిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క స్పందించారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా లబ్ధి పొందాలని చూస్తోందని మంత్రి సీతక్క ఆరోపించారు. సామాజిక మాధ్యమాల ద్వారా తాను కూడా చాలా ఇబ్బంది పడ్డానని, తనపై పెట్టిన పోస్టులకు మానసికంగా ధైర్యం కోల్పోయానని అన్నారు. నిజాయతీగా పని చేసే మహిళల ధైర్యాన్ని సామాజిక మాధ్యమాలు దెబ్బతీస్తుందని తెలిపారు. ఒక మంచి పని చేసి సామాజిక మాధ్యమాలో పోస్టు చేస్తే దాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరో 10 మంది సాయం చేసేలా ఉండాలని సూచించారు. మార్చురీ అన్న పదం ఒక వ్యక్తిని ఉద్దేశించి అన్నది కాదని, ఒక పార్టీని అన్నారని వెల్లడించారు.రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడమేంటని ప్రశ్నించారు. బాడీ షేమింగ్ చేయకూడదని, సోషల్ మీడియాకి హద్దు ఉండాలని అన్నారు. అబద్ధాలకి బ్రాండ్ అంబాసిడర్‌గా బీఆర్ఎస్ మారిందని, ఒక అబద్ధాన్ని వంద సార్లు చెబితే నిజం అవుతుందని ఆ పార్టీ నమ్ముతోందని తెలిపారు. సోషల్ మీడియాలో బీఆర్ఎస్, బీఆర్ఎస్ అన్నదమ్ములని అన్నారు. సోషల్ మీడియాలో పెట్టే పోస్టుల విషయంలో కట్టడికి ఒక చట్టం తీసుకురావాలని సూచించారు.

## తెలంగాణ తల్లిని మెజార్టీ ప్రజలు ఒప్పుకోవడం లేదు

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

విగ్రహంలో బతుకమ్మ, బోనం ఉంటేనే ఒక ప్రత్యేకత ఉంటుందని.. కానీ ఎలాంటి ప్రత్యేకతలు లేకుండా రూపొందించిన తెలంగాణ తల్లిని మెజార్టీ ప్రజలు ఒప్పుకోవడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. శనివారం శాసన మండలిలో కవిత మా ట్లాడుతూ ఆంధ్రా మ్యూజిక్ డైరెక్టర్ చేత తెలంగాణ గీతం రూపొందించారని, అది ఎవరికీ అర్థం కావడం లేదన్నారు. ఏం.. మన తెలంగాణలో మ్యూజిక్ డైరెక్టర్లు లేరా..? మిగితా 5వ పేజీలో





# మహిళా లోకానికి బేగంపేట్ స్టేషన్ అంకితం

బలగం టీవి, హైదరాబాద్

తెలంగాణ రైల్వేల సమగ్రాభివద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఇందుకోసం ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బేగంపేట రైల్వే స్టేషన్ పూర్తిగా మహిళా లోకానికి అంకితం చేయనున్నామని మంత్రి వెల్లడించారు. బేగంపేట అమత్ స్టేషన్ పునరాభివద్ధి మొదటి దశ పనులను శనివారం కేంద్ర మంత్రి పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణంలో పర్యటించి, పలు రకాల పనుల తీరును పర్యవేక్షిస్తూ అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ అమత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రూ.38కోట్లతో స్టేషన్ పునరాభివృద్ధి పనులు చేపట్టామని, అందులో తొలివిడత రూ.26 కోట్లతో చేపట్టిన పనులు 90శాతం పూర్తయ్యాయని, మరో 5 నుంచి 10 శాతం సుందరీకరణ పనులు మాత్రమే జరగాల్సి ఉందన్నారు. ఆ వెంటనే రూ. 12 కోట్లతో రెండో విడత పనులను కూడా చేపడతామని వివరించారు. పనులు నిర్వహించే సమయంలో ఇక్కడి నుంచి రాకపోకలు సాగించే రైళ్లు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా

చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ రైల్వేస్టేషన్ లో సెక్యూరిటీ గార్డుల నుంచి అధికారుల వరకు అందరూ మహిళా ఉద్యోగులే ఉండనున్నారని స్పష్టం చేశారు. మోడీ నేతత్వంలో రైల్వే స్టేషన్లలో స్వచ్ఛత కార్యక్రమాలు, సుందరీకరణ పనులు చేపడుతున్నామని చెప్పారు. బేగంపేట రైల్వే స్టేషన్లో పూర్తి స్థాయి వైఫై సదుపాయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఆలాగే స్టేషన్ పరిధిలో వినియోగించిన నీటిని ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారాశుద్ధి చేసి నీటిని తిరిగి మొక్కలకు, స్టేషన్‌లోని ఇతర పనులకు వినియోగించేందకు చర్యలు చేపడుతున్నామన్నారు. బేగంపేట రైల్వే స్టేషన్‌కు ఎంఎంటీఎస్ రైళ్ల కనెక్టివిటీ ఉందని,ప్రస్తుతం ఇక్కడ నుంచి 15వేల మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నారని, స్టేషన్ ఆధునీకరణ తరువాత ఈ సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశాలు ఉన్నాయని మంత్రి చెప్పారు. అమత్ భారత్ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 40రైల్వే స్టేషన్ల పునరాభివద్ధి చేస్తున్నామని , అందులో హైదరాబాద్‌లో తీసుకుంటే బేగంపేట్‌తో పాటు మేడ్చల్, యాకత్ పురా, నాంపల్లి, కాచిగూడ, ఉందానగర్,మలక్‌పేట,హైటెక్ సిటీ, హఫీజ్ పేట సేట్ స్టేషన్లు పునరాభివద్ధి చేపడుతున్నట్టు వెల్లడించారు. కేంద్రం ఆధునీకరించబోయే రైల్వే స్టేషన్లన్నీ ఎయిర్ పోర్టుల మాదిరి అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శశిధర్ రెడ్డి, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం రుణమాఫీ నిరూపిస్తే రాజీనామా చేస్తా

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం శాసనసభలో మాట్లాడే సమయం లో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వర్సెస్ బీఆర్ఎస్ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డిగా కొనసాగింది. తాను అబద్ధాలు మాట్లాడటం లేదనీ, తన నియోజకవర్గంలోనే 127 గ్రామాల్లో ఏదైనా ఒక గ్రామాన్ని మీరే ఎంచుకుని వంద శాతం రుణమాఫీ అయినట్టు చూపాలని భట్టికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. ఒకవేళ వంద శాతం రుణమాఫీ చేసినట్టు నిరూపిస్తే రాజీనామా ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తానని సభావేదికగా ప్రకటించారు. రుణమాఫీ, గృహలక్ష్మి పథకాల వల్ల బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నియోజకవర్గంలో ఎంత మంది లబ్దిపొందారనే విషయాన్ని డిప్యూటీ సీఎం అంకెలతో వివరంగా చదివి వినిపించారు.

తన నియోజకవర్గంలో ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని బీఆర్ఎస్ సభ్యులు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నొక్కిచెప్పారు. తన నియోజక వర్గంలోని 127 గ్రామాల్లో ఏ ఒక్క గ్రామంలోనైనా వంద శాతం రుణమాఫీ పూర్తయినట్టు చూపెడితే తాను ముక్కు నేలకు రాస్తాననీ, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు సవాల్ విసిరారు. మాట మాట్లాడితే వంద శాతం రుణమాఫీ చేశామని కాంగ్రెస్ సర్కారు పచ్చి అబద్ధాలు చెబుతున్నదని విమర్శిం చారు. ఇంత అప్రజాస్వామ్య, అహంకారపూరిత ప్రభుత్వాన్ని ఉమ్మడి రాష్ట్ర, తెలంగాణ చరిత్రలో పరిపాలిం చిన 19 ప్రభుత్వాల్లో తానెప్పుడూ చూడలేదంటూ చురకలు అంటించారు. మహిళా జర్నలిస్టులపై కేసులు పెట్టడాన్ని తప్పుబట్టారు. రుణమాఫీ కాని రైతులకు కూడా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగా విద్యాశాఖలో 2 లక్షల డ్రాపౌట్స్ పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాసంస్థలకు నిధుల కేటాయింపులో కూడా ప్రభుత్వం విఫలమైందని అన్నారు. విద్యావ్యవస్థ పూర్తిగా పడకేసిందన్నారు. ఎనిమిది వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయా యన్నారు. దీంతో ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు ఇబ్బంది పడుతున్నాయనీ, సిబ్బందికి, లెక్చరర్లకు జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదని సభా దృష్టికి తీసుకొచ్చారు. వైద్యరంగం మరీ దారుణంగా తయారైందన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో కనీస వసతుల్లేవనీ, టెస్టులు బయట చేయించుకోవాలంటున్నారనీ, మందు గోళీలు కూడా బయట కొనుకొచ్చుకోవంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో 481 మంది విద్యార్థులు చనిపోయారనీ, 491 మంది రైతులు, 116 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారనే విషయాన్ని సభాదృష్టికి తీసుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదన్నారు. ఫార్మాసిటీ రద్దు చేయొద్దని సర్కార్‌కు విజ్ఞప్తి చేశారు. కులగణనను తాము కాదు..కాంగ్రెస్ ఎమ్మెల్సీనే తప్పుబడుతున్నారని చెప్పారు. నెక్లెస్‌రోడ్డులోని అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించాలని సూచించారు. ఇచ్చిన హామీమేరకు పింఛన్లను పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుబంధును కాంగ్రెస్ సర్కారు ఎగ్గొడుతున్నదని విమర్శించారు. లోఓల్టేజీతో వ్యవసాయ బావుల మోటార్లు కాలిపోతున్నాయని వాపోయారు.

# రెండోసారి నేనే ముఖ్యమంత్రి

- **మొదటిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ఓట్లు వేశారు**
- **రెండోసారి నా మీద నమ్మకంతో ఓట్లు వేస్తారు**
- **శాసనమండలి ప్రాంగణంలో సీఎం రేవంత్‌రెడ్డి**



బలగం టీవి, హైదరాబాద్

రాష్ట్రానికి రెండో సారి కూడా తానే సీఎం అవుతానని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్య లు చేశారు. మొదటిసారి బీఆర్ఎస్ పార్టీపై వ్యతిరేక తతో తమకు ఓటు వేశారన్న రేవంత్ రెండో సారి మాకు ఓటు వేస్తారని చెప్పారు. సంక్షేమ పథకాల లబ్దిదారులే తమ ఓటర్లని పేర్కొన్నారు. మరో పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వమే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. శనివారం రాష్ట్ర మీడియా వ తినిధులతో రేవంత్ చిట్ చాట్ చేశారు. ఎన్నికల ప్రచారంలో తాము ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులే తమ ఓటర్లని అన్నారు. రాష్ట్రంలో 25 లక్షల కోట్ల రుణమాఫీ జరిగిందని, ఒక్క కుటుంబంలో నలుగురు ఉంటే అందరికీ రుణమాఫీ చేశామని, అటువంటి ఉమ్మడి కుటుంబాలలోని వారు కోటి మంది ఉంటారని చెప్పుకొచ్చారు.

కోటి మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తామని, వారు వేసే ఓట్లతోనే గెలుస్తామని అన్నారు. రాష్ట్రంలో కులగణన ఇప్పుడు కాకుంటే ఇక ఎప్పటికీ కాకపోయేదని, ప్రజలెవరైనా ఆస్తులు, అప్పుల గురించి తప్పుగా చెప్పవచ్చేమో కానీ కులాన్ని ఎవరూ తప్పుగా చెప్పరు అని అన్నారు. జనాభా లెక్కల గురించి కేంద్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను అడిగిందని, దీని ప్రకారం 2026లో జనాభా లెక్కలు పూర్తిచేసి 2027లో నోటిఫై చేస్తారని భావిస్తున్నట్టు చెప్పారు. ఇందుకు అనుగుణంగా కేంద్రం డీలిమిటేషన్‌కు సమాయత్తం అవుతుందని, ఈ నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాలు నష్టపోవద్దని తాము ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.

ఈ నెల 31వ తేదీలోగా రైతులందరికీ రైతుభరోసా సాయం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ప్రసంగం మీద ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి శనివారం అసెంబ్లీలో సమాధానమిచ్చారు. రైతబంధు కింద గత ప్రభుత్వం ఒక్కో ఎకరానికి ఏడాదికి రూ.10 వేలను అందించిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం ఆ మొత్తాన్ని రూ.12 వేలకు పెంచి అమలు చేస్తున్నామని తెలిపారు. రైతుభరోసా నిధులను విడతల వారీగా విడుదల చేస్తున్నామని తెలిపారు.

ఏపీ ప్రభుత్వం నిర్మించిన పులిచింతల ప్రాజెక్టుతో తెలంగాణకు ఎలాంటి నష్టం లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను వదులుకునే ప్రసక్తే లేదని అన్నారు. కృష్ణాజలాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని శాసనసభలో బీఆర్ఎస్ సభ్యుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి లేవనెత్తిన అంశంపై మంత్రి స్పందించారు. కృష్ణా జలాల్లో తెలంగాణా వాటాను తేల్చేందుకు కేంద్రం వద్ద పోరాడుతున్నామని చెప్పారు.

# అప్పులు తప్పులు సరిచేయడానికే 15 నెలలు సరిపోయింది

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు తోడ్పాటును అందించే కార్యక్రమా లను సోదాహరణగా వివరించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం చేసిన చర్యలపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. విభజన తర్వాత రాష్ట్ర నీటి వాటా సాధనకు ఎలాంటి ప్రయత్నాలు చేసిందీ వివరించారు. తెలంగాణకు న్యాయబద్ధ ంగా దక్కాల్సిన నీటి వాటా కోసం చేస్తున్న ప్రయత్నాలు, పోరాటాలను తెలిపారు. గత పదేళ్ల కాలంలో నీటి కేటాయింపుల విషయంలో తెలంగాణ వాటా దక్కించుకోవడంలో ఎలా విఫలమైందీ ప్రాజెక్టుల వారిగా ముఖ్యమంత్రి గారు వివరించారు.

మహిళల సాధికారత కోసం చేపట్టిన పనుల ఒక్కొక్కటిగా సమగ్రంగా వివరించారు. అలాగే గత పదేండ్లలో విద్యా రంగ పరిస్థితులను విడమరుస్తూ, విద్యా రంగ అభివృద్ధికి 15 నెలలుగా ప్రజాప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ను సభముందు ఆవిష్కరించారు. పదేళ్లుగా నిర్వీర్యం చేసిన యూనివర్సిటీలను తిరిగి జీవం పోయడానికి చేసిన ప్రయత్నాలను చెప్పారు. విద్యార్థుల్లో నైపుణ్యం కొరవడి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించని పరిస్థితులను అధ్యయనం చేసి సాంకేతిక నైపుణ్యం పెంచాలన్న ఉద్దేశంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ స్థాపన, క్రీడాభివృద్ధికి ప్రత్యేకంగా యూనివర్సిటీ స్థాపన, క్రీడాభివృద్ధికి ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా దేశాలతో ఒప్పందాలు, దశాబ్దాలుగా మూస పద్ధతిలో నడుస్తున్న ఐటీఐలను ఆధునిక సాంకేతికత జోడించి ఏటీసీలుగా మార్చుతున్న విధానాలను తెలియజేశారు.

ఉద్యోగ నియామకాల విషయంలో పదేళ్లలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్ట దిగజారిందని చెబుతూ దాని ప్రతిష్టను కాపాడటానికి తీసు కున్న చర్యలను తెలియజేశారు. పేపర్ లీకేజీలతో అప్రతిష్టపాలైన పరిస్థితి నుంచి ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ పోటీ పరీక్షలను నిర్వహిస్తూ, ప్రజాప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో 57 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిన చరిత్ర దేశంలో ఏ రాష్ట్రానికి లేదన్నారు. తెలంగాణ నిరుద్యోగ రేటు కూడా తగ్గిందని గణాంకాలు వివరించారు.

విద్యా రంగాన్ని పట్టించుకోని కారణంగా గత పదేండ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు తగ్గిపోయిందని, ఆ పరిస్థితిని చక్కదిద్దడానికి డీఎస్సీ నిర్వహించి 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయడం, పదోన్నతులు కల్పించడం, బదిలీల ప్రక్రియ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. పాఠశాలలను మెరుగుపరచడానికి అవసరమైతే చట్ట సభల్లో ప్రత్యేకంగా చర్చ చేసి అవసరమైన చర్యలను తీసుకుందామని అన్నారు. రాష్ట్రం కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తుందని, దేశ ప్రధానమంత్రితో సహా ఢిల్లీ వెళ్లి అనేక మంది కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి రావలసిన ప్రాజెక్టులు, నిధుల గురించి అడిగిన వివరాలను సభ ముందు పెట్టారు. ఏఏ మంత్రులను కలిసిందీ ఏ ఏ ప్రాజెక్టుల కోసం సహకరించాలని కోరిందీ విడమరిచారు.

హైదరాబాద్ చారిత్రాత్మక లాల్ దర్వాజ ఆలయ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుంచి 20 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. ఇటీవలే ఉస్మానియా ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన విషయాన్ని చెప్పారు. వరంగల్‌కు విమానాశ్రయం సాధించినట్టుగానే ఆదిలాబాద్, రామగుండం, నిజామాబాద్ విమానాశ్రయాల సాధన కోసం కృషి చేస్తామన్నారు. 2022 లో ఉభయ సభల్లో గవర్నర్ ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలను ప్రారంభించారని, 2023 బడ్జెట్ సమావేశాల సందర్భంగా కూడా అలాంటి ప్రయత్నం జరగ్గా, న్యాయస్థానం జోక్యంతో విధిలేని పరిస్థితిలో గవర్నర్ ప్రసంగానికి అప్పటి ప్రభుత్వం అనుమతినిచ్చిదని గుర్తుచేస్తూ, ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు మంచిది కాదన్నారు. రాజ్యాంగ సంస్థలైన కేంద్రం, గవర్నర్, న్యాయ వ్యవస్థ, ఎన్నికల వ్యవస్థ... రాష్ట్రాలు అన్నింటితో సత్సంబంధాలను ఏర్పాటు చేసుకుని వ్యవస్థలను గౌరవించుకోవాలని చెప్పారు. ప్రజాస్వామిక సంప్రదాయాలకు కట్టుబడి తమ ప్రభుత్వం నిర్వహిస్తున్న శాసనసభ సమావేశాల్లో సూచనలు, సలహాలు ఇచ్చిన సభ్యులందరికీ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎవరు జర్నలిస్టులో చెప్పండి

జర్నలిస్టు అనే పదానికి అర్థం ఏంటో జర్నలిస్టు సంఘాలు చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎవరు జర్నలిస్టులో లిస్టు ఇవ్వండి... ఆ జాబితాలో ఉన్నవారు ఇలా తప్పుంచేస్తేఏ శిక్ష విధిస్తారో మీరే నిర్ణయించండి. ఆ లిస్టులో లేని వారిని క్రిమినల్ కిందనే చూస్తామని పేర్కొన్నారు. ఎలాంటి గుర్తింపు లేకుండా. యూ ట్యూబ్ ఛానెళ్లు పెట్టుకొని అసభ్య పదజాలంతో ఇష్టం ఉన్నటు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా? లేక ఐ అండ్ పీఆర్, డీఏవీపీ ఆమోదించిన పత్రికలు, ప్రసార సాధనాలు ఇచ్చే ఐడీ కార్డులు కలిగిన వారు జర్నలిస్టులా ?అని రేవంత్ ప్రశ్నించారు. ఐ అండ్ పీఆర్ మంత్రి జర్నలిస్టు సంఘాలతో సమావేశం కావాలని సూచిస్తున్నాన్నారు. 'మేము ఓపికతో మర్యాదతో ఉంటున్నాం. మీకెంతమంది ఉన్నారో తెలియదు. నాకు చికాకు వస్తే లక్షలాది మంది మా పిల్లలు రోడ్లమీదకు వచ్చి ఒక్కొక్కడి బట్టలూడ దీసి కొడతారు. చట్టాలపై సంపూర్ణమైన సమ్మకం, గౌరవం ఉంది కాబట్టి వీరు నకుండా ఊరుకుంటున్నాం. అది చేతగాని తనంగా భావించవర్లు అని ము ఖ్యమంత్రి హెచ్చరించారు. సీఎం కుర్చీలో ఉన్నా అన్ని భరిస్తానని అనుకోవద్దు. చట్టపరిధిలోనే అందరి భరతం పడతా... ఎక్కడో దగ్గర దీనికి పరిష్కారం చూపించా ల్సిన అవసంరం ఉంది. స్పీకర్ అనుమతితో ఒక రోజు దీనిపై చర్చ చేద్దాం అని సీఎం పేర్కొన్నారు.

వారిని బట్టలూడదీసి రోడ్లమీద తిప్పిస్తానని రేవంత్ రెడ్డి హెచ్చరిచారు. జర్నలిస్టు రేవతి అరెస్టు విషయంలో బీఆర్ఎస్ వైఖరిపై సీఎం మండిపడ్డారు. కొందరు పెయిడ్ ఆర్టిస్టులను తెచ్చి పార్టీ ఆఫీస్ లోనే పెట్టి వీడియోలు రికార్డు చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్టులుగా పెడితే వాటిపై పోలీసులు కేసు పెట్టి పెట్టి ఇద్దర్ని అరెస్టుచేశారు. దానికి బీబర్ఎస్ నేతలకు దుఃఖం వస్తున్న ది. సోషల్ మీడియాలో వాళ్లు పెట్టిన భాష ఓ సారి వినండి. జర్నలిస్టుల ముసుగులో మమ్మల్ని మా ఇంట్లోని మహిళలపై ష్టా రీతిలో తిట్టిస్తున్నారని బీఆర్ఎస్ పై ఫైర్ అయ్యారు. ఒక్కొక్కణ్ని ఉప్పు పాతరేస్తా.. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడు తున్నా ఆ భాష వింటే రక్తం మరుగుతుం ది. కుటుంబ సభ్యులను అంతేసి మాటలు అంటుంటే మీరసలు మనుషులేదా? మీకు భార్యా బిడ్డలు, తల్లిదండ్రులు. లేదా? మీ అమ్మనో, మీ చెల్లినో, మీ భార్యనో ఈ రకంగా మాట్లాడితే మీరు వింటారావ్యని ప్రశ్నించారు.

# బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు...

- **ఆన్‌లైన్ బెట్టింగ్ ,గేమింగ్‌కు అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు...**
- **ఎస్పీ మహేష్ బి. గితే**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని,అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని ఎస్పీ మహేష్ బి. గితే శనివారం ఒక ప్రకటన లో హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పి ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ కి బానిసలుగా మరి అప్పులపాలపై ప్రాణాలకు



మీదకు తెచ్చుకుంటున్నారని అన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసే ఇన్ఫ్లుఎన్సర్లు పై,వ్యక్తులపై కేసులు నమోదు కావడం జరుగుతుందని తెలిపారు.

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వాహకులు సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని,బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు టెక్చుకోవద్దన్నారు.ఆన్‌లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ వేర్ ఉందని, ఫేక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్ ,ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.



## 11వ కెనాల్ ప్రారంభించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వినతి పత్రం అందజేసిన రైతులు..**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల**

ప్యాకేజీ నెం 11/6 కాలువ ప్రారంభం కోసం పెద్దలింగాపూర్, నర్సింహులపల్లి, రామాజిపేట, బాలమల్లు పల్లే, ఎడ్లోనికుంట, చిక్కుడువానిపల్లే గ్రామాల రైతుల రిలే నిరహార దీక్షని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కి రైతులు వినతి పత్రం అందజేశారు. “గ్రామాలకు దాదాపు ఈ కెనాల్ ద్వార 300 ఎకరాలకు సాగు నీరు అందుతుంది. ఆగిపోయిన ఈ కెనాల్ ను కంప్లీట్ చేసి దాదాపు 150 మంది రైతుల భూములకు నీరందించి ఆదుకోవాలని కోరుతున్నాము. అగిపోయిన స్థలం మహమ్మద్ రఫీ వద్ద నుండి దాచారం శివారులోగల ఆగివున్నది కావున తాత్కలికంగా నైన కందకం తీసి పైన పేర్కోన్న మా గ్రామాల రైతులను ఆదుకోవాల్సందిగా కోరుతున్నాం” అని రైతులు అన్నారు.

# బీఆర్ఎస్ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలి



**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నర్సయ్య డిమాండ్ చేశారు .శనివారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెూలీ పండుగ సందర్భంగా రంగులు చల్లుకొని ప్రశాంతంగా పండగ చేసుకుంటున్న ప్రజల మధ్య ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. కనీసం పండగ పూట అని చూడకుండా మాజీ మంత్రి కేటీఆర్ ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనానికి పిలుపునివ్వడం దానికి వంత పాడుతూ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య తన అనుచర వర్గంతో దిష్టిబొమ్మ దహనానికి పాల్పడడం అవివేకమన్నారు కనీసం పండగ పూట రంగులు చల్లుకొని నవ్వుతూ కేరింతలు కొడుతూ దిష్టిబొమ్మ దహనం చేయడం వారి అహంకారానికి నిదర్శనం అన్నారు. అసెంబ్లీ నుంచి. జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం జరగరాని నేరం జరిగినట్టుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమాన్ని నిర్వహించడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అహంకారం ఇంకా తొలిగిపోలేదని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కె సాబేర బేగం వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి డైరెక్టర్లు గంట చిన్న లక్ష్మి మిండేటి శ్రీనివాస్ సూడిద రాజేందర్ చెట్పల్లి బాలయ్య తిరుపతిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ నాయకులు మరి శ్రీనివాసరెడ్డి గంట బుచ్చయ్య గౌడ్ కొండాపురం శ్రీనివాస్ రెడ్డి కార్తీక్ గౌడ్ శ్రీనివాస్ బండారి బాల్ రెడ్డి నంది కిషన్ గుర్రం రాములు గుడ్ల శ్రీనివాస్ భూపాల్ రెడ్డి రాజయ్య ఎల్లగౌడ్ బాలు యాదవ్ రమేష్ ఇమామ్ కిషన్ మల్లారెడ్డి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణంపై సీఎం దృష్టి సారించాలి

**-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేంద్రంగా సీఎంఆర్ఎఫ్ దందా**

**- రాజన్న సిరిసిల్ల మాజీ జెడ్పి వైస్ చైర్మెన్ సిద్ధం వేణు ఆరోపణలు**

**బలగం టీవీ , సిరిసిల్ల**

అనారోగ్యానికి గురైన బాధితులకు అందాల్సిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, వారికి అందకుండా రాబందుల పాలవుతున్నాయని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిద్ధం వేణు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన కూనబోయిన రవి యొక్క సీఎంఆర్ఎఫ్ 60000ల చెక్కుని,రహీంఖాన్ పేట కు చెందిన కత్తి రవి ఖాతాలో జమ చేసుకుని కాంగ్రెస్ నాయకులు పంచుకున్నారని అన్నారు.వల్లంపట్ల గ్రామానికి చెందిన ఎల్. శ్రీనివాస్ 26000ల సీఎంఆర్ చెక్కు మంజూరు అయిందని, అనారోగ్య కారణం వల్ల శ్రీనివాస్ చనిపోతే,ఆ గ్రామ నాయకులు మరో గ్రామానికి చెందిన ఎల్.శ్రీనివాస్ అనే వ్యక్తి పేరు మీద జమ చేసి, రూ. 26000 డబ్బులు వల్లంపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఫోన్ పే ద్వారా తీసుకున్నాడని అన్నారు. రహీంఖాన్ పేట సీఎం ఆర్ఎఫ్ చెక్కు గోల్ మాల్ మాల్ విషయములో అసలు దొంగలను వదిలి ఒక గ్రామస్తాయి నాయకున్నీ సస్పెండ్ చేశారని,అసలు దొంగలను సస్పెండ్ చేయడంతో పాటు వారి పై ఎమ్మెల్యే కవ్వంపల్లి



సత్యనారాయణ కేసు నమోదు చేయించి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు. ఆరోగ్య ప్రధాత అని చెప్పుకునే ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, నియోజకవర్గములో గిసొంటి అనారోగ్యమైన పనులేంటని ప్రశ్నించారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దొంగలకు సద్ది కట్టే విధంగా వ్యవహరిస్తున్నారని,ఇప్పటి వరకు సుమారు 50 లక్షల వరకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణం జరిగినట్లు సమాచారం ఉందని అన్నారు. ఇంత కుంభకోణం జరుగుతున్న ఎమ్మెల్యే ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు.ఎమ్మెల్యే గా కవ్వంపల్లి సత్యనారాయణ గెలిచినప్పటి నుంచి ఎన్ని చెక్కులు వచ్చాయో నియోజకవర్గములోని ఏ గ్రామంలో ఎంత మందికి వచ్చాయో లబ్ధిదారులకు ఎంత మందికి డబ్బులు జమ అయ్యాయో పూర్తి పారదర్శకతతో ఏసీబీ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లం వెంకన్న, సాదుల్, కొట్టే వెంకన్న, ఒల్లలా రవి, కూనబోయిన రఘు, కూస నరేష్, దయ్యాల మహేష్, సదువాల సత్యం, సదువాల పర్శరాం, కాదుపాక రాములు,మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాలల పలుకు బడికి ఒత్తిడిలకు తలొగ్గి...!



**మాదిగ నిరుద్యోగులకు ద్రోహం చేస్తున్న రేవంత్ సర్కార్**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమారపు శరవింద్**

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట వీర్నపల్లి,ఎల్లారెడ్డిపేట ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాల నియామక ప్రక్రియ చేపడుతామని శాసనసభ సాక్షిగా మాట్లాడిన మాటలకు విలువ లేదా ముఖ్యమంత్రి.....?.. మాటలతో మభ్యపెట్టి ఉన్న ఉద్యోగాలు మాలలకు దోచిపెట్టి నమ్మిన జాతికి రేవంత్ రెడ్డి నమ్మకద్రోహం తలపెడుతున్నారని అన్నారు.ఇప్పటికే నష్టపోయాం మళ్లీ ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేస్తూ రేవంత్ సర్కార్ మరింత నష్టానికి గురిచేసింది మాదిగలే కాకుండా మెజార్టీ ఎస్సీ కులాలకు ఉద్యోగాలు దక్కనీయకుండా ద్రోహం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇచ్చిన మాటకు కట్టుబడి విడుదల చేస్తున్న వివిధ ఉద్యోగ పరీక్ష ఫలితాలకు కూడా వర్గీకరణ వర్తించేలా ఆర్డినెన్స్ తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాన్నియమాకాలు చేపట్టాలని అన్నారు.ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీలో సంపూర్ణమైన వర్గీకరణ చట్టాన్ని తక్షణమే తీసుకురావాలి అని డిమాండ్ చేస్తూ చేయడం జరిగింది నిరసన దీక్ష చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ముక్క దేవయ్య, రాజేష్, ప్రధాన కార్యదర్శి బక్కి నరసయ్య, ప్రచార కార్యదర్శి నర్సయ్య, కార్యదర్శి సిరిసిల్ల రాజయ్య,పట్టణ అధ్యక్షులు కనకరాజు,గ్రామ శాఖ అధ్యక్షులు సోమారపు బాలరాజు, సీనియర్ నాయకులు కుల పెద్దమనుషులు ప్రహ్లాద్ సోమారపు లక్ష్మణ్, సుధాకర్, జే.దేవయ్య,కానాపురం అంజయ్య, తిరుపతి,మల్లేష్, కొడముంజ దేవరాజ్,నరసయ్య, దేవరాజు,దళిత నాయకులు అందే సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయం



**- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ**

**బలగం టీవీ , తంగళ్ళపల్లి**

అన్నదాతల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా పాలన ధ్యేయమని కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ అన్నారు.శనివారం తంగళ్ళపల్లి మండలం జిల్లెళ్ళ గ్రామ చెరువులోకి వచ్చే సాగునీటి కాలువను మరియు దాచరం మీదుగా చిన్న లింగాపూర్ పరిసర గ్రామాలకు వచ్చే కాలువలను రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎల్ఎం 4, ఎల్ 5 కాలువల ద్వారా పలు గ్రామాలకు సాగు అందివ్వడానికి కృషి చేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే ,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ మాట్లాడుతూ 11/6 ఎల్ఎం కాలువ శాశ్వత పరిష్కారం ద్వారా లక్ష్మీపురం గ్రామం వరకు నిర్మాణం పూర్తిచేసి అన్నదాతలకు అండగా ఉండేందుకు ప్రభుత్వ పెద్దలు కృషి చేస్తున్నారని అన్నారు.కాలువ నిర్మాణం కోసం ల్యాండ్ అక్వజేషన్ లో భూమి కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించే దిశగా కేకే మహేందర్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.తమ గ్రామాలకు సాగు నీరు రావాలని రాత్రింబవళ్ళు కష్టపడి కేసుల పాలైన వివిధ గ్రామాల రైతులకు అండగా ఉంటామని అన్నారు.ప్రజా పాలనలో అన్నదాతలు బాధపడితే చూస్తూ ఊరుకోమని,వారికి అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల వ్యవసాయ కమిటీ అధ్యక్షులు, డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ నాయకులు,జిల్లా కాంగ్రెస్ నాయకుల తో పాటు జిల్లెళ్ల, చినలింగాపూర్,

# డబ్ల్యూపీఎల్ విజేత ముంబయి

- రెండో సారి టైటిల్ కైవసం చేసుకున్న ముంబై ఇండియన్స్
- మూడో సారి ఫైనల్‌లో ఓడిన ఢిల్లీ



**బలగం టీవి, హైదరాబాద్**

వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ విజేతగా నిలిచింది. ముంబై ఇండియన్స్ కప్ గెలవడం ఇది రెండో సారి. శనివారం ఉత్కంఠగా సాగిన ఫైనల్లో ముంబై ఇండియన్స్ 8 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై విజయం సాధించింది.

టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన ముంబయి ఇండియన్స్ జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ పోరాటంతో మంచి స్కోరు చేయగలిగింది. ఓపెనర్లు యాస్తిక (8), హేలీ మాథ్యూస్ (3) త్వరగానే పెవిలియన్ చేరారు. వీళ్లిద్దరినీ మరీన్ కాప్ ఔట్ చేసింది. 14కే రెండు వికెట్లు పడ్డ దశలో నాట్ సీవర్ (30)తో కలిసి హర్మన్ ప్రీత్ ఇన్నింగ్స్ నిర్మించింది. 44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో హర్మన్ ప్రీత్ 66 పరుగులు చేసింది. 103/2తో ముంబయి పటిష్ట స్థితిలో నిలిచింది. కానీ తెలుగమ్మాయి శ్రీ చరణి.. నాట్ సీవర్ ను ఔట్ చేసి ఈ భాగస్వామ్యాన్ని విడగొట్టింది. ఆ వెంటనే మూడు వికెట్లు పడ్డాయి. హర్మన్ ప్రీత్ ను సదర్లాండ్ వెనక్కి పంపింది. కానీ చివర్లో అమన్ జోత్ (14 నాటౌట్), సంస్క్రృతి (8 నాటౌట్) కలిసి పరుగులు చేయడంతో ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 149 పరుగులు చేసింది

అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 141 పరుగులు చేసి ఓటమిపాలైంది. వరుస ఓవర్లలో కెప్టెన్ మెగ్ లాన్నింగ్(13)తో పాటు షెఫాలీ వర్మ(4) పెవిలియన్ చేరారు. దాంతో పవర్ ప్లేలో ఢిల్లీ 2 వికెట్లకు 37 పరుగులే చేసింది. అనంతరం జెస్ జొనాస్సెన్(13), అన్నబెల్ సదర్లాండ్(2) కూడా ఔటవ్వడంతో ఢిల్లీ పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో జెమీమా ఆచితూచి ఆడి ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేసింది. జెమీమా రోడ్రిగ్స్(21 బంతుల్లో 4 ఫోర్లతో 30), మరిజాన్ కాప్(25 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో40), నికి ప్రసాద్(25 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 25 నాటౌట్) రాణించగా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ముంబై బౌలర్లలో అమెలియా కేర్(2/25) రెండు వికెట్లు తీయగా.. నాట్ సివర్ బ్రంట్(3/25) మూడు వికెట్లు పడగొట్టింది. షబ్నిమ్ ఇస్మాయిల్, సైకా ఇషాక్,

# నితీశ్ కుమార్ రెడ్డి ఫిట్

**బలగం టీవి, హైదరాబాద్**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి ఫిట్‌నెస్ సాధించాడు. జాతీయ క్రికెట్ అకాడమీ నుంచి క్లియరెన్స్ సర్టిఫికెట్ పొందాడు. దాంతో నితీశ్ రెడ్డి ఆదివారం సన్‌రైజర్స్ జట్టుతో చేరనున్నాడు. కాగా గతేడాది ఐపీఎల్‌లో సత్తా చాటి 'ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్'గా నిలిచాడు ఈ విశాఖపట్నం కుర్రాడు. రైజర్స్ తరపున బరిలోకి దిగిన ఈ పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ 13 మ్యాచ్‌లలో కలిపి 303 పరుగులు చేశాడు. ఈ నేపథ్యంలో టీమిండియా సెలక్టర్ల దృష్టిని ఆకర్షించిన నితీశ్ రెడ్డి గతేడాది అక్టోబరులో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. బంగ్లాదేశ్‌తో స్వదేశంలో టీ20 సిరీస్ సందర్భంగా అరంగేట్రం చేసిన ఈ 21 ఏళ్ల ఆటగాడు.. అనూహ్య రీతిలో అదే ఏడాది టెస్టుల్లోనూ రంగప్రవేశం చేశాడు.

క్రికెటర్ నితీశ్ ఇటీవల జరిగిన ఆస్ట్రేలియా టెస్టు సిరీస్‌లో అద్భుతంగా రాణించిన విషయం తెలిసిందే. అయితే ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ సమయంలో అతను గాయానికి గురయ్యాడు. ఫిట్‌నెస్‌కు చెందిన అన్ని రొటీన్ పరీక్షలను నితీశ్ రెడ్డి క్లియర్ చేసినట్లు తెలుస్తోంది. యో-యో టెస్టులో కూడా అతను పాసైనట్లు రిపోర్టు ఉంది. బెంగుళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నితీశ్ .. కోలుకుంటున్నాడు. ఫిజియో అతనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. ఐపీఎల్‌లో నితీశ్ ఇప్పటి వరకు 15 మ్యాచ్‌లలో కలిపి 303 పరుగులు సాధించడంతో పాటు.. మూడు వికెట్లు తీశాడు. కాగా, గతేడాది ఆఖర్లో జరిగిన మెగా ఆక్షన్‌కు ముందు నితీశ్‌ను రూ.6 కోట్లకు అట్టిపెట్టుకుంది ఆరెంజ్ ఆర్మీ.

# బుమ్రాను అర్థం చేసుకోవడంలో విఫలమయ్యా

- ఆసీస్ క్రికెటర్ మెక్‌స్వీనే

**బలగం టీవి, హైదరాబాద్**




'బుమ్రాను అర్థం చేసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యా' అని ఆసీస్ క్రికెటర్ మెక్‌స్వీనే పేర్కొన్నారు. గతేడాది జరిగిన బోర్డర్ -గావస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది. భారత పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. ఆ జట్టు ఓపెనర్ నాథన్ మెక్‌స్వీనేని మూడు టెస్టుల్లో 4 సార్లు బుమ్రానే ఔట్ చేశారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో బుమ్రాపై ప్రశంసల వర్షం కురిపించిన మెక్‌స్వీనీ.. భారత పేసర్‌ను అర్థం చేసుకోవడంలో ఘోరంగా విఫలమైనట్లు పేర్కొన్నారు. " బీజీటీలో మాకు బుమ్రా నుంచి చాలా సవాల్ ఎదురైంది. అతడొక అద్భుతమైన బౌలర్. నేను అతడి బౌలింగ్‌ను అర్థం చేసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యా. అంతకుముందు ఎప్పుడూ బుమ్రాను ఎదుర్కోకపోవడమూ దీనికి కారణం. బంతిని సరైన ప్రాంతంలో సంధిస్తే ఫలితం ఎలా వస్తుందో అతడి బౌలింగ్‌ను చూస్తే అర్థమైపోతుంది. కేవలం నేనొక్కడిని మాత్రమే కాదు.. మా జట్టులోని ఇతర ఆటగాళ్లు బుమ్రాపై ఆధిక్యం ప్రదర్శించలేకపోయారు. నాకు అదికాస్త ఆత్మవిశ్వాసం ఇచ్చింది. నన్ను మాత్రమే కాకుండా జట్టునంతా అతడు టార్గెట్ చేశాడు" అని మెక్‌స్వీనే వ్యాఖ్యానించారు.

# బౌండరీ నుంచి బాక్సాఫీసుకు....

- రాబిన్‌హుడ్ నుంచి డేవిడ్ వార్నర్ ఫస్ట్ లుక్ విడుదల!

**బలగం టీవి, హైదరాబాద్**




టాలీవుడ్ యువ నటుడు నితిన్, వెంకీ కుడుముల కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. 'భీష్మ' సినిమా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ మూవీ వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా మార్చి 28న విడుదల కానుంది. ఈ మూవీలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన ఫస్ట్‌లుక్‌ను నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేసింది. "బౌండరీ నుంచి బాక్సాఫీస్‌కు వస్తున్న వార్నర్‌కు భారత సినిమాకు స్వాగతం" అంటూ వార్నర్ ప్రత్యేక పోస్టర్‌ను పంచుకుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నితిన్ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



# అనగనగా ఆస్ట్రేలియాలో ట్రైలర్ విడుదల

**బలగం టీవి, హైదరాబాద్**

సహాన ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ పై బి.టి.ఆర్ శ్రీనివాస్ నిర్మాణ సారథ్యంలో తారక రామ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం అనగనగా ఆస్ట్రేలియాలో. తాజాగా ఈ చిత్ర ట్రయిలర్ విడుదల అయింది. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించారు. దర్శకుడు తారక రామ మాట్లాడుతూ.. ఈ చిత్ర షూటింగ్ మొత్తం ఆస్ట్రేలియాలోనే చేశామన్నారు. తెలుగు వాడు అయిన తాను ఆస్ట్రేలియాలో ఐటీ జాబ్ చేసుకుంటూ అక్కడే సెటిల్ అయినట్లు చెప్పారు. చిన్నతనం నుంచి సినిమాలపై ఇష్టంతో జాబ్ చేసుకుంటూనే ఫిల్మ్ కోర్స్ లో మాస్టర్స్ చేసినట్లు చెప్పారు. మొత్తం షూటింగ్ 122 రోజుల్లో 83 లోకేషన్స్ లో పూర్తి చేసినట్లు చెప్పారు. చాలా మంది స్క్రిప్ట్ చదవి ఈ చిత్రం ఇక్కడ చేయడం కష్టమన్నారని.. అయినా పట్టువిడువకుండా పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం కేవలం తెలుగులోనే రిలీజ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ చిత్రం మార్చి 21 ప్రేక్షకుల ముందుకు వస్తుంది అందరూ ఆశీర్వదించాలని కోరారు.

# ఢిల్లీ కెప్టెన్‌గా అక్షర్ పటేల్

**బలగం టీవి, హైదరాబాద్**



రానున్న ఐపీఎల్ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్‌కు అక్షర్ పటేల్ సారథ్యం వహించనున్నాడు. ఈ విషయాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. కెఎల్ రాహుల్ కెప్టెన్సీ చేపట్టేందుకు ఆసక్తి చూపించలేదు. దీంతో ఢిల్లీ యాజమాన్యం ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను కెప్టెన్‌గా నియమించింది. కిందటి సీజన్‌లో జట్టుకు సారథ్యం వహించిన రిషబ్ పంత్‌ను ఢిల్లీ యాజమాన్యం వదులుకుంది. దీంతో కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేయాల్సిన పరిస్థితి అనివార్యమైంది. తొలుత సీనియర్ ఆటగాడు రాహుల్‌ను కెప్టెన్‌గా నియమించాలని ఢిల్లీ యాజమాన్యం భావించింది. కానీ కెప్టెన్సీపై రాహుల్ ఆసక్తి చూపించలేదు. దీంతో మరో కీలక ఆటగాడు అక్షర్‌కు ఈ బాధ్యతలు అప్పగించింది. అక్షర్ పటేల్ ఇప్పటి వరకు ఐపీఎల్‌లో 150 మ్యాచ్‌లు ఆడాడు. ఈ క్రమంలో 1,653 పరుగులు, 123 వికెట్లను పడగొట్టాడు. ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలో అక్షర్ ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకున్నాడు. కీలక సమయంలో బ్యాట్‌తో, బంతితో రాణించి టీమిండియా ట్రోఫీ సాధించడంలో తనవంతు సహకారం అందించాడు.

# పవన్ కళ్యాణ్‌కు ప్రకాశ్ రాజ్ కౌంటర్

**బలగం టీవి, హైదరాబాద్**



జనసేనాని పవన్ కళ్యాణ్ చిత్రాడలో జరిగిన జనసేన పార్టీ ఆవిర్భావ సభలో మాట్లాడుతూ తమిళనాట హిందీని తమపై రుద్దుతున్నారని హడావిడి చేస్తున్న కొందరి గురించి కామెంట్స్ చేశారు. అంటే పరోక్షంగా తమిళనాడు అంశాన్ని ప్రస్తావించారు. అన్ని దేశ భాషలే కదా. తమిళనాడులో హిందీ వద్దని అనడం ఎంత వరకు కరెక్ట్. మరి తమిళ సినిమాలను హిందీలోకి అనువదించకండి.. హిందీవాళ్ల డబ్బులు కావాలి.. కానీ హిందీ భాష వద్దంటే ఎలా? మనం భాషలను ద్వేషించాల్సిన అవసరం లేదు. దేశానికి తమిళం సహా బహుళ భాషలు కావాలి.. బహుభాషలే దేశానికి మంచిది అంటూ పవన్ కళ్యాణ్ కామెంట్ చేశారు. అయితే పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకి ప్రకాశ్ రాజ్ తనదైన శైలిలో స్పందించారు. మీ హిందీ భాషను మా మీద రుద్దకండి', అని చెప్పడం ఇంకో భాషను ద్వేషించడం కాదు, ' స్వాభిమానంతో మా మాతృభాషను, మా తల్లిని కాపాడుకోవడం', అని పవన్ కళ్యాణ్ గారికి 'ఎవరైనా చెప్పండి ప్లీజ్' అంటూ ప్రకాష్ రాజ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రకాష్ రాజ్ గతంలో కూడా పవన్ కళ్యాణ్‌కి కౌంటర్స్ ఇచ్చిన విషయం తెలిసిందే.



# కాంచీపురం వకుళ సిల్క్స్‌ను ప్రారంభించిన నటి నిధి అగర్వాల్

**బలగం టీవి, హైదరాబాద్**

కాంచీపురం వకుళ సిల్క్స్, తెలంగాణలో తన మొదటి స్టోర్‌ను శనివారం ప్రారంభించిం ది. మదీనాగూడ, మియాపూర్‌లోని మెయిన్ రోడ్‌లో ప్రముఖ సినీ నటి నిధి అగర్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొని స్టోర్‌ను ప్రారంభిం చారు.

# నిర్మాతగా సమంత మొదటి సినిమా విడుదలకు సిద్ధం

**బలగం టీవి, హైదరాబాద్**

ప్రముఖ కథానాయిక సమంత నిర్మాతగా మారి సినిమాలు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. తన సొంత నిర్మాణ సంస్థ ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ నిర్మాణంలో తొలి ప్రాజెక్ట్‌గా 'శుభం' పేరుతో ఓ తెలుగు చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వసంత్ మరిగంటి అందించిన కథతో సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సి.మల్లిగ్ రెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్,శ్రావణిలు ఈ చిత్రంలో ముఖ్య పాత్రలో కనిపిస్తారు. త్వరలోనే ఈ చిత్రం థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా మృదుల్ సుజిత్‌సేన్, ప్రొడక్షన్ డిజైనర్‌గా రామ్‌చరణ్ తేజ్, ఎడిటర్‌గా ధర్మేంద్ర కాకర్లాడ్‌లు వ్యవహరిస్తున్నారు.

## టెలిమెట్రిక్ సిస్టమ్‌ను పెట్టిస్తున్నాం

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**బలగం టీవి, హైదరాబాద్**

కృష్ణా జలాల నీటి వినియోగంపై టెలిమెట్రిక్ సిస్టమ్‌ను పెట్టిస్తున్నామని సాగు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కేసీఆర్ నిర్ణయాల వల్లనే కృష్ణా జలాల వాటాలో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని చెప్పారు. పులిచింతల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు న్యాయమే జరిగిందన్నారు. శనివారం శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ సభ్యులు సభలో అవాస్తవాలు మాట్లాడుతూ ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దని సూచించారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీవర్గీకరణకు క్లియర్ చేసే పనిలో తమ ప్రభుత్వం ఉందన్నారు. బీసీ కులగణన విషయంలో అంకెల మీద ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు. 1,04,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు 50 రోజులు కష్టపడి వివరాలు సేకరించారని తెలిపారు. ఇంత శాస్త్రీయ పద్ధతిలో ఏ కులగణన కూడా ఇప్పటివరకూ జరగలేదన్నారు. రాష్ట్రంలో బీసీల జనాభా ఆరు శాతం పెరిగిందన్నారు. ఓసీల సంఖ్య ఆరు శాతం తగ్గిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అసెంబ్లీలో డిక్లర్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపబోతున్నామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కరోజులో సమగ్ర కుటుంబ సర్వే చేసి ఇప్పటి వరకు కూడా వివరాలు వెల్లడించలేదని విమర్శించారు. కేటీఆర్, కేసీఆర్, హరీశ్‌రావు సర్వేలో ఎందుకు పాల్గొనలేదని నిలదీశారు. తమ ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందన్నారు. పోతిరెడ్డి పాడు నుంచి 44 క్యూసెక్కుల నుంచి 88 క్యూసెక్కులను తరలించుకుపోయేలా కాల్వ చేసింది బీఆర్ఎస్ హయాంలోనేనని చెప్పారు.



## బలగం కథనానికి స్పందన

### డి 4 కాల్వ ద్వారా నీటి విడుదల

**బలగం టీవి, హైదరాబాద్**




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం. ఈనెల 09 తేదీన ప్రచరితమైన తలుపున గోదారి– మన బతుకు ఎడారి కథనానికి స్పందించిన చొప్పదండి ఎమ్మెల్యే సత్యం.మల్కాపూర్,తడగొండ, అనంతపల్లి, కోరేం గ్రామాల రైతులు పంట చివరి దశకు నీళ్ళుకవాలని కోరగా వెంటనే స్పందించి, డి 4 కాల్వ ద్వారా కొండాపూర్ మైసమ్మ చెరువుద్వారా ద్వారా నీటిని విడుదల చెపించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి మాట్లాడుతూ: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇచ్చిన మాట ప్రకారం చొప్పదండి నియోజకవర్గంలో "ఒక గుంట కూడా ఎండి పోనియ్యా"అని మాట ఇచ్చి నెరవేర్చిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## తల్లిదండ్రులు చేతు మీదుగా విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ

**బలగం టీవీ , బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలోని కేజీవీబీ పాఠశాల లో శనివారం రోజున విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి, అనంతరం తల్లిదండ్రులు చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ లింగవ్వ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ ఎత్తేయండి

### శాసనసభలో స్పీకర్‌ను కోరిన హరీశ్‌రావు

**నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్**

బీఆర్ఎస్ సభ్యులు జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎత్తేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు మాజీమంత్రి, బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు. శనివారం శాసనసభ సమావేశాలు ప్రారంభం కాగానే హరీశ్‌రావు మాట్లాడారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ అంశాన్ని పున:పరిశీలించాలని కోరారు. జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి ఎక్కడ కూడా ఏకవచనంతో సంబోధించలేదని తెలిపారు. స్పీకర్ అంటే తమకు గౌరవం ఉందని చెప్పారు. సస్పెండ్ చేసేముందు జగదీశ్‌రెడ్డికి మాట్లాడే అవకాశమిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఏకపక్ష నిర్ణయాలు సరిగాదన్నారు.

## తెలంగాణ తల్లిని మెజార్టీ ప్రజలు ఒప్పుకోవడం లేదు

- **బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత**

(మొదటి పేజీ తరువాయి)

విగ్రహంలో బతుకమ్మ, బోనం ఉంటేనే ఒక ప్రత్యేకత ఉంటుందని.. కానీ ఎలాంటి ప్రత్యేకతలు లేకుండా రూపొందించిన తెలంగాణ తల్లిని మెజార్టీ ప్రజలు ఒప్పుకో వడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. శనివారం శాసన మండలిలో కవిత మాట్లాడుతూ ఆంధ్రా మ్యూజిక్ డైరెక్టర్ చేత తెలంగాణ గీతం రూపొందించారని, అది ఎవరికీ అర్థం కావడం లేదన్నారు. ఏం.. మన తెలంగాణలో మ్యూజిక్ డైరెక్టర్లు లేరా..? అని కవిత ప్రశ్నించారు. తెలంగాణలో ఎవరూ మ్యూజిక్ డైరెక్టర్లు లేనట్లుగా ఆంధ్రా వారితో తెలంగాణ గీతాన్ని రూపొందించడంతో సోషల్ మీడియాలో తీవ్ర అభ్యంతరంవ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ తల్లిని ఉద్యమ సమయంలో వేలాదిగా పెట్టుకున్నామని, ఆ తెలంగాణ తల్లికి గెజిట్ లేదు.. జీఓ లేదని, తెలంగాణ తల్లిని మాములు తల్లిని చేశారని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని జైలు గోడల మీద రాసిన గొప్ప కవి స్వతంత్ర సమరయోధులు దాశరధి శతజయంతిని ప్రభుత్వం నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్టంలో

2 కోట్ల 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందంటే.. అది కచ్చితంగా కాళేశ్వరం ప్రాజెక్టు. బీఆర్ఎస్ పాలనతోనే జరిగిందన్నారు. కాళేశ్వరం ద్వారా ప్రతి చెరువును నింపామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తుందన్నారు. 20 వేల కోట్ల రుణమాఫీచేస్తామని, ఎన్నికల ముందు ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటికి అప్పు తీరక సంపూర్ణ రుణమాఫీ జరగక రైతులు ఆవేదన చెందు. తున్నారని ఎమ్మెల్సీ కవిత చెప్పారు.

తాను ఎక్కడికి వెళ్లినా ప్రతి రైతు రూ.500 బోనస్ గురించి అడుగుతున్నారని కవిత తెలిపారు. రాష్టంలో పెట్టుబడులపై శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదని, అందుకే ఆయన తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా నడుచుకోవడం లేదని కవిత విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మైనారిటీలకు మంత్రులు ఉండేవారని, రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మైనారిటీలు ఎవరూ మంత్రులుగా లేకపోవడం బాధాకరమని కవితవెల్లడించారు కర్మ సిద్ధాంతాన్ని అనుభవించాల్సిందే..రేవంత్‌కు ఎమ్మెల్సీ కవిత చురకలు

## పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో 588 మందికి కారుణ్య నియామకాలు

### 19న పత్రాలు అందజేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి

**బలగం టీవి, హైదరాబాద్**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో కారుణ్య నియామాకాల కింద రాష్ట్ర సర్కారు 588 మందికి ఉద్యోగాలివ్వనున్నది. ఈ నెల 19న రవీంద్రభారతిలో జరిగే సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నారు. వాస్తవానికి 2016 నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో కారుణ్య నియామాకాల కోసం ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. ఆ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక చొరవ తీసుకుని ఫైలును క్లియర్ చేసేలా సీఎంపైనా, ఆర్థిక శాఖ మంత్రిపైనా ఒత్తిడి తీసుకొచ్చి సక్సెస్ అయింది. మంత్రి సీతక్క చొరవతో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆ ఫైలును క్లియర్ చేశారు. ఈ నిర్ణయంతో 588కి మంది ఉద్యోగాలు లభించనున్నాయి.

## కేసీఆర్ చావును కోరటమేంటి..?

### మీడియా పాయింట్‌లో మాజీ మంత్రి వేముల

**బలగం టీవి, హైదరాబాద్**




కేసీఆర్ చావును కోరటమనేది ఏ సంస్కారమని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం అసెంబ్లీలోని మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు కోసం, పదవులు త్యాగం చేసి, అలుపెరుగని పోరాటం చేసిన కేసీఆర్ పట్ల సీఎం రేవంత్ రెడ్డి కుసంస్కారంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే శాసన సభలో ఆయన ఇచ్చిన సమాధానాన్ని తాము బహిష్కరించామని చెప్పారు. ఆయన ప్రసంగం మొత్తం కేసీఆర్ జపం, బీజేపీని పొగడ్తలతో ముంచెత్తారని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీలు, హామీల అమలు ప్రస్తావన ఊసే లేదని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడికి చాంబర్ కేటాయించటం కొన్ని దశాబ్దాలుగా ఉన్న సంప్రదాయమనీ, కానీ..ఈ ప్రభుత్వం కేసీఆర్‌పై అక్కసుతో చాంబర్‌నుంచి బైటికి గెంటేశారని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు సూచించిన వ్యక్తిని పీఏసీ చైర్మెన్‌గా నియమిస్తారనీ, కానీ.. పార్టీ మారిన వ్యక్తికి పదవి ఇవ్వటమేంటని ప్రశ్నించారు. ఇంత అసభ్యంగా ఏ ముఖ్యమంత్రి మాట్లాడలేదని గుర్తు చేశారు. అబద్ధాలకు చిరునామా సీఎం రేవంత్‌రెడ్డి అని చెప్పారు. అబద్ధాలతో సభను, రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. బాల్కొండ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 318 కోట్ల రుణమాఫీ చేస్తే, కాంగ్రెస్ రూ.170 కోట్లు మాత్రమే మాఫీ చేసిందని గుర్తు చేశారు. ఇది తప్పని రుజువు చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాలు విసిరారు.

### బాల్కొండలో 31 వేల మందికి రుణమాఫీ కాలేదు

తన నియోజకవర్గ పరిధిలో 51 వేల మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉండగా కేవలం 20 వేల మందికే అయిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నొక్కిచెప్పారు. ఇంకా 31 వేల మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఎత్తిచూపారు. బీఆర్ఎస్ హయాంలో రెండు విడతల్లో చేసిన రుణమాఫీ కంటే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ చాలా తక్కువ అని కుండలుబద్దలు కొట్టినట్టు చెప్పారు. శనివారం శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేక్రమంలో ఆయన మాట్లాడారు. తాను చెప్పింది అవాస్తవమైతే సీఎం ఇచ్చే సమాధానంలో ఈ విషయాన్ని ప్రస్తావించాలని కోరారు. తాము నిలబడి మాట్లాడాలనుకుంటే చాలు కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగుతు న్నారనీ, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అని విమర్శలు ఎక్కుపెడుతున్నారని వాపోయారు. తమ ప్రభుత్వం ఏమి చేసిందనేది గతమనీ, మీరు చేస్తామన్నది చేయకుండా తమ పార్టీపై పడి ఏడవటమేందని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినదగ్గర నుంచీ ఏడుస్తూనే ఉన్నారనీ, ఇంకా ఈ ఏడుపులు ఎన్నాళ్లు అంటూ నిలదీశారు. రుణమాఫీ చేశాం.. బోనస్ ఇచ్చాం.. రైతు బంధు ఇచ్చాం.. అని చెప్పుకోవడం గాదు.. ఎన్నికల సమయంలో ఏం చెప్పారు? హామీల సంగతేంటి? అసలు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు? ఎంత మందికి ఇచ్చారు? అనే దాన్ని వివరంగా మంత్రులు సమాధానాలు ఇవ్వాలని కోరారు.

## పోలీస్ వీధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి రిమాండ్

**బలగం టీవీ ఎల్లారెడ్డిపేట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో ఓ వ్యక్తి పోలీస్ నిధులకు ఆటంకం కలిగించడమే కాకుండా దురుసుగా ప్రవర్తించినందుకు అతడిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని ఎస్సై రమాకాంత్ శనివారం రోజు తెలిపారు. హెరి కానిస్టేబుల్ శ్రీనివాసరావు శుక్రవారం సాయంత్రం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గొల్లపల్లి బస్టాండ్ లో ఓ పండ్ల వ్యాపారి ఎస్ కే హమీద్ తో గడ్డి నవీన్ అనే వ్యక్తి తో గొడవ జరుగుతుండగా హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ ఆఫీస్, నర్సింలు వీరిద్దరికి సముదాయిస్తుండగా గడ్డి నవీన్ పోలీసులను చేతులతో న్యూసెన్స్ చేశాడు. హెరి కానిస్టేబుల్ శ్రీనివాసురావు ఫిర్యాదు మేరకు అతడి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరు పరచగా 14 రోజులు జుడిషియల్ కస్టడీ విధించినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా సరే పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన, అనవసరంగా 100 కు కాల్ చేసి ఇబ్బందులకు గురి చేస్తే వారిపైన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.